ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: తలసాని

అమీర్‌పేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ అమ్మవారి



బల్కంపేట ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

కల్యాణం చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కల్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అమ్మవారి కల్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అల్పాహారం, భోజనం అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈవో మహేందర్‌గౌడ్, నోడల్ అధికారి అన్నపూర్ణ, హైమావతి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలను బాల్‌రెడ్డి, అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సంతోష్ కుమార్, సురేష్‌గౌడ్, కూతురు నర్సింహ, బలరాం, గోపిలాల్ చౌహాన్ పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన శేషుకుమారి

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శేషుకుమారి పార్టీ శ్రేణులతో కలిసి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సోమవారం గర్భగుడిలో అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, శ్రీలక్ష్మి, కూతురు నర్సింహ, కట్టా బలరాం తదితరులు ఉన్నారు.

కల్యాణం టికెట్ల పంపిణీలో గందరగోళం

● ఈవోతో గొడవ పడిన మాజీ ధర్మకర్తలు, భక్తులు

అమీర్‌పేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రజా ప్రతినిధుల పట్టింపులేమి, దేవాదాయ శాఖ అధికారుల ఇష్టారాజ్యంతో ఈ సారి కల్యాణం టికెట్ల పంపిణీలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి సంవత్సరం కల్యాణానికి మూడు రోజుల ముందే టికెట్లు పంపిణీ చేయగా, ఈసారి మాత్రం నూతన విధానానికి తెరలేపారు. టికెట్ల కుదింపుతో పాటు కల్యాణం టికెట్ల కోసం వారం రోజుల ముందే రూ.3వేలు తీసుకున్న ఆలయ అధికారులు పంపిణీ విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో సహనం కోల్పోయిన భక్తులు ఈవో కార్యాలయం ముందు గుమిగూడి ఆందోళనకు దిగారు. ముందస్తు కార్యచరణ ప్రణాళిక లేకుండా వీవీఐపీ, వీఐపీ, సాధరణ పాసులను స్థానికులకు ఇవ్వకపోవడంతో పలువురు ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు ఈవో కార్యాలయం ముందు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్యాణం టికెట్ల పంపిణీ కోసం డబ్బులు తీసుకుని కూడా నేటికీ ఎందుకు ఇవ్వడం లేదని మాజీ ధర్మకర్తలు ఈవోతో గొడవకు దిగారు. దేవాదాయ కమిషనర్ నుంచి ఆదేశాలు రాకపోవడం వల్లే టికెట్ల పంపిణీలో ఆలస్యం జరుగుతుందని ఈవో మహేందర్‌గౌడ్ దాటవేసే ప్రయత్నం చేశారు. ఇందుకు ఆగ్రహించిన మాజీ ధర్మకర్తలు గొడవకు దిగడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. పద్ధతి ప్రకారం జరిగే టికెట్ల పంపిణీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగానే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపించారు.

వ్యక్తి అవయవ దానం.. మరో ముగ్గురికి ప్రాణదానం



రామకృష్ణ

నిమ్స్, జూన్ 30 ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేయడం ద్వారా ఆయన భార్య మరో ముగ్గురికి ప్రాణదానం చేశారు. జీవన్‌దాన్ అధికారులు తెలిపిన ప్రకారం.. పెద్దపల్లి జవహర్‌నగరుకు చెందిన తుమ్మ రామకృష్ణ(56) టైలర్. జూన్ 26న అకస్మాత్తుగా కిందపడిపోయాడు. దాంతో తలకు తీవ్ర గాయమయ్యింది. కుటుంబసభ్యులు వెంటనే అతన్ని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో 29వ తేదీన బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. అవయవ దానంపై అతని భార్య రాజనిర్మలకు వైద్యులు అవగాహన కల్పించారు. ఆమె అంగీకరించడంతో అతని శరీరం నుంచి లివర్, 2 కిడ్నీలను సేకరించి మరో ముగ్గురు వ్యక్తులకు అమర్చారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అవకాశమివ్వండి

● మాజీ కార్పొరేటర్ మురళీగౌడ్

బంజారాహిల్స్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న ఉప ఎన్నికలో బీసీ నాయకుడిగా తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని మాజీ కార్పొరేటర్ మురళీగౌడ్ కోరారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. జూబ్లీహిల్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం పరిధిలోని యూసుఫ్‌గూడ డివిజన్‌కు తాను రెండు పర్యాయాలు కార్పొరేటర్ పనిచేసినట్టు చెప్పారు. అంతే కాకుండా తెలంగాణ ఏర్పడ్డాక అప్పటి టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసినట్టు తెలిపారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరి పార్టీ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆయన వివరించారు.

'ఆలయాల వద్ద సమస్యలను పరిష్కరించాలి'

బంజారాహిల్స్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బోనాల నేపథ్యంలో ఆలయాల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సూచించారు. ఫిలింనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బోనాల ఏర్పాట్లపై సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిలింనగర్‌లో అషాఢమాస, శ్రావణమాస బోనాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చాలా ఆలయాల వద్ద టైల్స్ పగిలిపోయాయని, చెత్త పేరుకుపోయిందని తెలిపారు. వీటన్నింటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఆలయాల వద్ద నీటి వసతి కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ ఏఎంహెచ్ఓ రవి, అమిత్, ఎఫ్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

'సోమాజిగూడలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు'

బంజారాహిల్స్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ డివిజన్ పరిధిలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తెలిపారు. శ్రీనగర్‌కాలనీ నవోదయకాలనీలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్‌కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వనం శ్రీనివాస్‌యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు స్వీపర్ల కారుణ్య నియామకాల కోసం విచారణ

ఖైరతాబాద్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగంలో కాంట్రాక్టు స్వీపర్ల కారుణ్య నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సోమవారం మెడికల్‌గా ఫిట్ లేని వారి కుటుంబసభ్యులను అధికారులు విచారించారు. రాత్రి 7.30 గంటలకు ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ సర్కిల్‌కు చెందిన దాదాపు 20 మంది కార్మికులను, వారి పిల్లలను అధికారులు విచారించారు. జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ, సర్కిల్ 19 వైద్యాధికారి రవి కార్మికుల ఆరోగ్య సమస్యలు, వారి కుటుంబసభ్యుల వివరాలు సేకరించారు. వీరు ఇచ్చిన నివేదికల ప్రకారం జోనల్ కమిషనర్ నియామకాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, ఖైరతాబాద్ సర్కిల్‌లో మరణించిన కార్మికులు 19 మంది ఉండగా మెడికల్‌గా ఫిట్‌గా లేనివారు 29 మంది ఉన్నారని వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

3 నుంచి కొత్త బీఎల్‌వోలకు శిక్షణ

ఖైరతాబాద్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): పోలింగ్ బూత్ అధికారులుగా(బీఎల్ఓ) ఇక నుంచి జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యోగులే ఉండనున్నారు. ఇప్పటివరకు బీఎల్‌వోలుగా పని చేస్తున్న వారికి సరైన అవగాహన లేకపోవడంతో వారి స్థానంలో పర్మినెంట్ ఉద్యోగులను నియమించినట్లు సర్కిల్ 18 ఉప కమిషనర్, ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారి సమ్మయ్య తెలిపారు. ఇటీవలే ఢిల్లీలో జరిగిన శిక్షణలో పాల్గొన్న సమ్మయ్య ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ బూత్‌లకు కొత్త బీఎల్‌వోలను నియమించామని తెలిపారు. వీరందరికీ ఈనెల 3 నుంచి నారాయణగుడలోని కేశవ్ మెమోరియల్ కళాశాలలో 5 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు.

'రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీని తొలగించాలి'

హైటెక్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ నవభారత్నగర్ నుంచి కాకతీయ హిల్స్ వెళ్లే రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీని తొలగించాలని బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ స్థల యజమానిని కోరారు. సర్వే నంబరు 17/2లో 30 ఏళ్లుగా ఉన్న రహదారిని మూసేయడం వల్ల వందలాది మంది చుట్టూ తిరిగి వెళ్లల్సి వస్తుందన్నారు. రహదారి లేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం రవికుమార్ యాదవ్ గుట్టల బేగంపేటలోని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల యజమాని భానోతు లక్ష్మణ్‌తో ఫోన్లో మాట్లాడి ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా రహదారి ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.రాధాకృష్ణ, మహేందర్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకుడు వినోద్, ఉపాధ్యక్షుడు విజయ్‌రెడ్డి, సుమన్‌నాయక్, గురుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

పంజాగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతిచెందింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈసీఐఎల్ ఈస్ట్ మారుతినగర్‌కు చెందిన కిరణ్మయి(29)కి బేగంపేట కుందన్‌బాగ్‌కు చెందిన శరత్‌తో 2023 డిసెంబరులో వివాహం జరిగింది. 20 రోజుల క్రితం ఆమె కడుపునొప్పితో బాధపడుతూ తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. దీంతో వారు వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకొచ్చారు. స్థానికంగా ఉన్న ఆస్పత్రిలో చూపించారు. వైద్యుల సూచనల మేరకు ఆమె మందులను వాడుతోంది. మళ్ళీ ఆమెకు కడుపునొప్పి రావడంతో ఈ నెల 29న కుటుంబసభ్యులు లక్డికపూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుంచి నిమ్స్ ఆస్పత్రికి తరలించగా ఆమె అదే రోజు రాత్రి మృతి చెందింది. వివాహం అయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధించారని, వారి వేధింపులను తాళలేక అనారోగ్యం బారిన పడి కిరణ్మయి మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రహ్మత్‌నగర్ జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బోరబండ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ జంక్షన్ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, అధికారులతో కలిసి మేయర్ సోమవారం పరిశీలించారు. జంక్షన్ అభివృద్ధిలో 11ఆస్తులు కోల్పోతున్న వారితో మాట్లాడి సాయత్రం వరకు నివేదిక అందించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అవసరమైతే స్టాండింగ్ కమిటీలో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ హిల్స్ బ్రహ్మశంకర్ నగర్‌లో ఓపెన్ జిమ్, హెచ్.ఎఫ్.నగర్ ఫేజ్-2 మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని జోనల్ కమిషనర్‌కు మేయర్ సూచించారు. ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన మేయర్ విజయలక్ష్మి ఫ్లడ్‌లైట్లు, ప్రహరీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. క్వారీ స్థలంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయడంతో దశాబ్దాలుగా రాళ్లుకొట్టి జీవించిన వడ్డెరలు నేడు ఉపాధి, ఇళ్లు లేక అవస్థ పడుతున్నారని తెలంగాణ వడ్డెర ఐక్యవేదిక ప్రతినిధి వేముల వెంకటేష్ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ స్థలంలో వడ్డెరలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. స్పందించిన మేయర్ స్థానిక కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డితో కలిసి తన కార్యాలయానికి రావాలని, వడ్డెరలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మూడు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలో పర్యటించి పలు పనులను పరిశీలించారు. కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, సీఈ సహదేవ్ రత్నాకర్, శానిటేషన్ ఏసీ రఘుప్రసాద్, ప్రాజెక్టు ఈఈ నూన్య నాసిక్, టౌన్ ప్లానింగ్ అధికారులు తులసీరామ్, శ్యామ్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్ డివిజన్‌లో పర్యటిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

'జాతీయ సమైక్యతను కొనసాగిస్తున్న హిందీ'

బేగంపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ సమైక్యతను హిందీ భాష కొనసాగిస్తుందని, అందరి సహకారంతో దేశ వ్యాప్తంగా హిందీకి అధికార భాష హోదా కొనసాగుతోందని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎ.కె. దత్తా అన్నారు. నగర అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రమంలో సోమవారం హిందీ నోటింగ్, డ్రాఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. హిందీ అధికారి ఉపేంద్ర శుక్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎ.కె. దత్తా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాతృభాషతో పాటే ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవాలని సూచించారు. అంతకు ముందు 23 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రతినిధులు పోటీ పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు మేనేజర్లు వి.వి.రావు, గోపకుమార్, జాయింట్ జనరల్ మేనేజర్ అపూర్వ జైన్, నగర అధికారిక భాష అమలు సంఘం సభ్య కార్యదర్శి డా. రాజ్ నారాయణ పాల్గొన్నారు.

'మీడియాపై, ప్రశ్నించే వారిపై దాడి సరికాదు'

పంజాగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే మీడియాపై, ప్రశ్నించే వారిపై దాడులు సరికాదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ)తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జాతీయ ఆర్గనైజర్ కె.ప్రభుదాస్, జాతీయ ఉపాధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, దక్షిణ భారత ఉపాధ్యక్షురాలు వి.దీనలతో కలిసి ఆయన మాట్లాడారు. మహా న్యూస్ చానల్‌పై బీఆర్ఎస్ పార్టీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కె. గోపి, వై.రత్న ప్రసాద్, ఎం.కె. పాష పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్ జైన్ ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అరుణ్ కుమార్‌జైన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. 2022లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. రైల్ నిలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన అధికారులు, ఉద్యోగులను ప్రశంసించారు. అంతకు ముందు మౌలాలిలోని ఆర్‌పీఎఫ్ శిక్షణ కేంద్రంలో ఆయనకు గౌరవ, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక వీడ్కోలు పరేడ్ నిర్వహించారు. అరుణ్‌కుమార్ జైన్ స్థానంలో సౌత్‌కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌కు ఇన్‌చార్జ్ జీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారని అధికారులు తెలిపారు.

'స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలి'

పంజాగుట్ట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టివ్ ఆఫ్ వుమెన్ జర్నలిస్ట్ డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మైనర్ కుమార్తెను చూపించే వీడియోలు, థంబ్‌నెయిల్‌లను వెంటనే తొలగించాలని కోరారు. కేసు దర్యాప్తు చేసే పోలీస్ అధికారులే లీకేజీలు ఇస్తున్నారని, ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులు సీవనజ, కట్ట కవిత, వై.కృష్ణ జ్యోతి, సలీమా, రాజేశ్వరి, పద్మ, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా సంస్థల యాజమాన్యాలు, ఎడిటర్లకు రాసిన బహిరంగ లేఖను వారు విడుదల చేశారు. చట్టపరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న హడావిడిని యావత్ సమాజం ఈసడించుకుంటుందన్నారు. ఈ విషయమై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్‌గిల్డ్‌కు లేఖ రాస్తామన్నారు.

పూర్ణచందర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

చిక్కడపల్లి : యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు పూర్ణచందర్‌ను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

శాంతి చర్చల కమిటీకి పార్టీలతో సంబంధం లేదు

● జస్టిస్ చంద్రకుమార్ ప్రకటన

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నక్సలైట్లు తక్షణమే హింసను ఆపేసి లొంగిపోవాలంటూ నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మళ్లీ పాత పాటే పాడారని శాంతిచర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ ఆక్షేపించారు. చర్చలు జరపాలని మావోయిస్టులు సూచిస్తున్నా ప్రభుత్వమే స్పందించడం లేదని విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టులు కాల్పుల విరమణను పాటిస్తామంటే హింసను వీడతామని చెప్పినట్లే కదా! అని తెలిపారు. చర్చలు లేకుండానే, లొంగిపోవాలనే ప్రభుత్వాల వైఖరిని మావోయిస్టు నాయకులు సమ్మతించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి మావోయిస్టు పార్టీతో చర్చల దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లకు మద్దతు పలుకుతున్న వారు బాధిత కుటుంబాల పరిస్థితి గురించి కూడా ఆలోచించాలని అమిత్‌షా చేసిన హితవుపైనా చంద్రకుమార్ స్పందించారు. శాంతి చర్చల కమిటీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో శాశ్వత శాంతి నెలకొనాలన్నదే ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ప్రాణనష్టం తలెత్తకుండా ఉండడానికి శాంతి చర్చలమార్గమే ఏకైక పరిష్కారమని శాంతి చర్చల కమిటీ కార్యనిర్వాహకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ సూచించారు.

ఎడారి దేశంలో జనసేన వీరమహిళ ఆపన్నహస్తం

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్ యువతి
- మృత్యువు నుంచి బయటపడినా ఒంటరిగా మిగిలిన వైనం
- బాధితురాలికి అండగా విశాఖ మహిళ ఉష
- 2,200 కిలోమీటర్లు ప్రయాణించి ఇండియాకు పంపిన వైనం

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి): ఆమె ఓ తెలుగు నర్సు. సేవే పరమావధిగా గల్ఫ్‌లోని బిషా అనే ఎడారి ప్రాంతంలో వేలాది మంది రోగులకు సేవలందిస్తోంది. అలాంటి ఆమె కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం నుంచి మృత్యుంజయరాలిగా బయటపడినా.. పరాయిగడ్డపై ఆత్మీయులు కొరవడి ఏకాకిగా మిగిలింది. ఆ సమయంలో రియాద్‌లో ఉంటున్న జనసేన పార్టీ విశాఖపట్నానికి చెందిన ఓ వీర మహిళ తానున్నానంటూ బాధితురాలికి ఆపన్న హస్తం అందించింది. సౌదీలో 2,200కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి ఆమెను సోమవారం స్వదేశానికి పంపించింది. వివరాలివీ.. సౌదీ అరేబియాలోని బిషా అనే ఎడారి ప్రాంతంలో ఓ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 34 ఏళ్ల గిరిజన యువతి ఒకరు కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు నుంచి బయటపడినా మెదడు, వెన్నుపూస, కాళ్లు, చేతులకు అనేక శస్త్రచికిత్సలు జరిగాయి. మెరుగైన వైద్య సదుపాయం అందించినా.. ఆమె ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మానసికంగా కుంగిపోయి కన్నీరు మున్నీరవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె దయనీయ పరిసితి తెలుసుకుని రియాద్‌లో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన చెందిన జనసేన పార్టీ వీరమహిళ, సామాజిక కార్యకర్త దుగ్గారపు ఉష చలించిపోయారు. ఓవైపు తనకు ఆరోగ్యం బాగోలేకపోగా, మరోవైపు పిల్లలకు పరీక్షలు ఉన్నప్పటికీ.. వారిని ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టి బాధితురాలి కోసం ఆమె ఉన్న ఆస్పత్రికి అతికష్టమ్మీద వెళ్లారు. రియాద్ నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని బిషాకు లోకల్ ఫ్లైట్‌లో వెళ్లి, బాధితురాలిని మరో 700 కిలోమీటర్ల దూరంలోని జెద్దాకు ఫ్లైట్‌లో తరలించారు. అక్కడి నుంచి అంతర్జాతీయ విమానంలో ఇండియాకు బాధితురాలిని పంపించి, తిరిగి మరో 700 కిలోమీటర్లు ప్రయాణించి రియాద్ చేరుకున్నారు. సమయానికి విమానాలు అందుబాటులో లేకపోగా, నాలుగైదు రోజులు శ్రమపడి మొత్తంగా రెండువేల కిలోమీటర్లకు పైగా ఏడారిలో ప్రయాణించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవలో తనకు అలసట కనిపించదని ఉష ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని, అప్పుడే తన శ్రమకు తగిన తృప్తి అని ఆమె చెప్పారు.

'నటరాజనగర్ రోడ్డును విస్తరించాలి'

ఎర్రగడ్డ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): నటరాజ్‌నగర్ రోడ్డును విస్తరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ మాజీ అధ్యక్షులు గూడూరు శ్రీధర్ రెడ్డి, సంఘ సేవకులు ఇస్మాయిల్ ఖాన్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏజీకాలనీ, నటరాజ్‌నగర్ నుంచి రాజీవ్‌నగర్, మోతీనగర్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. స్పందించిన కిషన్‌రెడ్డి రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన

బేగంపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): బేగంపేటలోని సెంటర్ ఫర్ డెవలప్‌ఎమెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబ హింసను ఎదుర్కొనే మహిళలు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రతినిధులతో పాటు ఎస్.ఐ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ గ్రేటర్ యువజన ప్రధాన కార్యదర్శిగా త్రినయ్ యాదవ్



ఖైరతాబాద్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా ఖైరతాబాద్‌కు చెందిన జి.త్రినయ్ యాదవ్ నియమితులయ్యాడు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు.

మెడికల్ షాప్‌నకు వెళ్లి వచ్చేసరికి బైక్ మాయం

పంజాగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మెడికల్ షాప్‌లో మందులు కొనుగోలు చేయడానికి వెళ్లిన వ్యక్తి బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా మదిరే గ్రామానికి చెందిన సి.చిన్నప్ప ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉంటూ కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో సోమవారం ఉదయం ఎర్రమంజిల్ మెట్రోస్టేషన్ పిల్లర్ నంబర్ 1125 వద్ద తన బైక్(ఏపీ30సీయూ1893)ను పార్క్ చేసి సమీపంలోని మెడికల్ షాపుకు వెళ్ళాడు. మందులు కొనుగోలు చేసి తిరిగి రాగా ద్విచక్ర వాహనం కనిపించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీ కొన్న కారు

● మద్యం మత్తులో ఉన్న ఇద్దరిపై కేసు నమోదు

పంజాగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న వారు క్షేమంగా బయటపడ్డారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి సూచిత్రా సర్కిల్ ప్రాంతానికి చెందిన జె.జయశంకర్, జె.ప్రజ్వల్ ఇద్దరూ సోమవారం ఉదయం కారు (నంబర్ టీఎస్07జీపీ1820)లో బంజారాహిల్స్ రోడ్ నంబర్-1 నుంచి పంజాగుట్ట వైపు వేగంగా వెళుతున్నారు. ఎన్.ఎఫ్.సి.ఎల్ జంక్షన్ సమీపంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టారు. కారు ముందు భాగం దెబ్బతిన్నది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో ఉన్న ఇద్దరికీ శ్వాస పరీక్ష నిర్వహించగా, వారు మద్యం తాగినట్లు తేలింది. దీంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

మెడికల్ షాపు యజమాని సెల్‌ఫోన్‌లో నుంచి నగదు బదిలీ

● యువకుడిపై కేసు నమోదు

బోరబండ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మెడికల్ షాపు యజమాని సెల్‌ఫోన్‌లో నుంచి వివిధ అకౌంట్లకు నగదు బదిలీ చేసిన యువకుడిపై బోరబండ పోలీస్‌లు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. బోరబండ రాజ్‌నగర్‌కు చెందిన బచ్చు హరినాథ్ బాబు బోరబండ బస్టాపు సమీపంలో శ్రీ గాయత్రి మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. అతని షాపులో కొన్నేళ్ళ క్రితం సూరజ్(19) పనిచేసి మానేశాడు. ఆ పరిచయంతో హరినాథ్ బాబు ఇంటికి సూరజ్ అప్పుడప్పుడు వస్తుండేవాడు. ఈ క్రమంలో అతని సెల్‌ఫోన్ నుంచి పలు దఫాలుగా రూ.35వేలను వేర్వేరు అకౌంట్లకు బదిలీ చేశాడు. బ్యాంకు నుంచి నగదు బదిలీ విషయంపై వచ్చిన సందేశాలతో అనుమానం వచ్చి హరినాథ్ ఇంటిలోని సీసీటీవి ఫుటేజ్‌ను పరిశీలించగా అతని సెల్‌ఫోన్ నుంచి సూరజ్ నగదును బదిలీ చేసినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జీఎంకు జ్ఞాపికను బహూకరిస్తున్న దక్షిణమధ్యరైల్వే ఉన్నతాధికారులు

ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అరుణ్ కుమార్‌జైన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. 2022లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. రైల్ నిలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన అధికారులు, ఉద్యోగులను ప్రశంసించారు. అంతకు ముందు మౌలాలిలోని ఆర్‌పీఎఫ్ శిక్షణ కేంద్రంలో ఆయనకు గౌరవ, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక వీడ్కోలు పరేడ్ నిర్వహించారు. అరుణ్‌కుమార్ జైన్ స్థానంలో సౌత్‌కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌కు ఇన్‌చార్జ్ జీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారని అధికారులు తెలిపారు.

పూర్ణచందర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

చిక్కడపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు పూర్ణచందర్‌ను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: తలసాని

అమీర్‌పేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ అమ్మవారి కల్యాణం చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కల్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అమ్మవారి కల్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అల్పాహారం, భోజనం అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈవో మహేందర్‌గౌడ్, నోడల్ అధికారి అన్నపూర్ణ, హైమావతి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలను బాల్‌రెడ్డి, అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సంతోష్ కుమార్, సురేష్‌గౌడ్, కూతురు నర్సింహ, బలరాం, గోపిలాల్ చౌహాన్ పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని



బల్కంపేట ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన శేషుకుమారి

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శేషుకుమారి పార్టీ శ్రేణులతో కలిసి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సోమవారం గర్భగుడిలో అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, శ్రీలక్ష్మి, కూతురు నర్సింహ, కట్టా బలరాం ఉన్నారు.

శాంతి చర్చల కమిటీకి పార్టీలతో సంబంధం లేదు

- జస్టిస్ చంద్రకుమార్ ప్రకటన

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నక్సలైట్లు తక్షణమే హింసను ఆపేసి లొంగిపోవాలంటూ నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మళ్లీ పాత పాటే పాడారని శాంతిచర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ ఆక్షేపించారు. చర్చలు జరపాలని మావోయిస్టులు సూచిస్తున్నా ప్రభుత్వమే స్పందించడం లేదని విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టులు కాల్పుల విరమణను పాటిస్తామంటే హింసను వీడతామని చెప్పినట్లే కదా! అని తెలిపారు. చర్చలు లేకుండానే, లొంగిపోవాలనే ప్రభుత్వాల వైఖరిని మావోయిస్టు నాయకులు సమ్మతించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి మావోయిస్టు పార్టీతో చర్చల దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లకు మద్దతు పలుకుతున్న వారు బాధిత కుటుంబాల పరిస్థితి గురించి కూడా ఆలోచించాలని అమిత్‌షా చేసిన హితవుపైనా చంద్రకుమార్ స్పందించారు. శాంతి చర్చల కమిటీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో శాశ్వత శాంతి నెలకొనాలన్నదే ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ప్రాణనష్టం తలెత్తకుండా ఉండడానికి శాంతి చర్చలమార్గమే ఏకైక పరిష్కారమని శాంతి చర్చల కమిటీ కార్యనిర్వాహకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ సూచించారు.



విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్న అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

రాంగోపాల్‌పేట్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు సనత్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అని మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తలసాని ఆదేశాల మేరకు సోమవారం నల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఓల్డ్)ల విద్యార్థులకు అరుణ శ్రీనివాస్‌గౌడ్ క్రీడా సామాగ్రిని అందజేశారు. జూన్ 20న స్కూల్ అదనపు తరగతుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులను ఏమి కావాలని అడగ్గా, వారు స్పోర్ట్ కిట్లు ఇప్పించాలని కోరారు. వారి కోరిక మేరకు క్రీడా సామగ్రిని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తెలి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి అంజనేయులు, నాయకులు జనార్దన్, నర్సింగ్, సాయితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



హెల్త్ క్యాంపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపన ప్రతాప్

బోయినపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : ఉచిత మెగా హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. బోయినపల్లి పెన్షన్ లైన్‌లో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పేద ప్రజలకు సోమవారం ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంపులో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందజేస్తున్నామని, అదేవిధంగా ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు నిర్వహించి కళ్ల అద్దాలు అందజేస్తున్నామని తెలిపారు. మారేడ్‌పల్లిలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదవారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలకై రెండు లక్షల రూపాయాలు విరాళాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం బల్వంత్ రెడ్డి, ముప్పిడి మధుకర్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, సదా, అశోక్, మురళి ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, పాలిశెట్టి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ లైన్ బస్తీవాసులకు ట్రాఫిక్ పోలీసులు సహకరించాలి

బోయినపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి పోలీస్ స్టేషన్ చౌరాస్తాలో స్థానిక పెన్షన్‌లైన్‌కు వెళ్లే బస్తీవాసులకు ఇబ్బందులు కలుగకుండా బాలానగర్ నుంచి బోయినపల్లి వెళ్లేదారిలో ఫ్రీ లెఫ్ట్ రోడ్డు సౌకర్యాన్ని మూసివేసి పూర్తిస్థాయిలో సిగ్నల్ వ్యవస్థను నాలుగు వైపులా పని చేసేలా కృషి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజుకు సోమవారం ఫోన్లో వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల అనంతరం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ట్రాఫిక్ పోలీసులకు 48 గంటల సమయం ఇచ్చారు. అప్పటికీ బస్తీవాసుల సమస్య పరిష్కారం కాకుంటే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తానని ఎమ్మెల్యే ఎస్సైకి తెలిపారు.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో ఆస్తులు కోల్పోయే వారికి అండగా ఉంటాం

సికింద్రాబాద్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఎలివేటెడ్ క్యారిడార్ల నిర్మాణంలో ఆస్తులు కోల్పోతున్న వారికి అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చూస్తామని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ అన్నారు. రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్స్ జేఏసీ చైర్మన్ తేలుకుంట సతీష్‌గుప్తా ఆధ్వర్యంలో పలువురు సభ్యులు సోమవారం శ్రీగణేష్‌ను కలిశారు. ఎలివేటెడ్ క్యారిడార్ల నిర్మాణం వలన తమ ఆస్తులు కోల్పోనున్నామని, తమకు న్యాయం చేయాలని ఆయనను కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, అవసరమైతే జేఏసీ సభ్యులను వారం రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకువెళతానని హామీ ఇచ్చారు. మణిగండ్ల శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రెడ్డి, లింగేష్, జె.శ్రీనివాస్, ప్రవీణ్, టి.విద్యాసాగర్, మల్లేష్‌గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలి

- ఇబ్బందికరంగా కొన్ని మీడియా సంస్థల తీరు
- మీడియాతో కలెక్టివ్ ఆఫ్ విమెన్ జర్నలిస్ట్స్

పంజాగుట్ట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టివ్ ఆఫ్ వుమెన్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మైనర్ కుమార్తెను చూపించే వీడియోలు, థంబ్‌నెయిల్‌లను వెంటనే తొలగించాలని కోరారు. కేసు దర్యాప్తు చేసే పోలీస్ అధికారులే లీకేజీలు ఇస్తున్నారని, ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులు సి.వనజ, కట్ట కవిత, వై.కృష్ణ జ్యోతి, సలీమా, రాజేశ్వరి, పద్మ, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా సంస్థల యాజమాన్యాలు, ఎడిటర్లకు రాసిన బహిరంగ లేఖను వారు విడుదల చేశారు. చట్టపరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న హడావిడిని యావత్ సమాజం ఈసడించుకుంటుందన్నారు. బాధలో ఉన్న స్వేచ్ఛ కుటుంబ సభ్యులను మరింతగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ విషయమై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్‌గిల్డ్‌కు లేఖ రాస్తామన్నారు.

వర్షాకాలం విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

చిలకలగూడ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ అంథోని చర్చి వద్ద సోమవారం చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడిపోవడంతో కార్పొరేటర్ రాసూరి సునీత సంబంధిత అధికారులతో కలిసి చెట్లు కొమ్మలు తొలగింపు పనులను పరిశీలించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కరెంటు స్తంభాల వద్ద చెట్ల కొమ్మలు తొలగించి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని, అలాగే విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా వుండాలని సూచించారు.



చెట్ల కొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

తిరుమలగిరి జూన్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమలగిరి చౌరస్తాలో సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏసీపీ శంకర్‌రాజు, ఎస్ఐ పర్దేసీ జాన్‌లు వాహనాల తనిఖీలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాంగ్‌రూట్‌లో వస్తున్న 8మంది వాహనదారులను పట్టుకుని రాంగ్‌రూట్‌లో వెళితే జరిగే ప్రమాదాల గురించి వివరిస్తూ కౌన్సిలింగ్ చేశారు. దీంతోపాటు జరిమానా కూడా విధించారు. మరోసారి ఇలా ప్రయాణిస్తూ పట్టుబడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు సూచించారు.

ఆత్మీయ వీడ్కోలు

చిలకలగూడ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లో సోమవారం 163మంది ఉద్యోగులు, అధికారులు పదవీ విరమణ పొందారు. రిటైరయిన వారికి ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాద్ హైదరాబాద్ డివిజన్లతో పాటు, లాలాగూడ వర్క్‌షాపు, కన్‌స్ట్రక్షన్ విభాగాల్లో వీరు విధులు నిర్వహించారు. అకౌంట్స్ విభాగంలో పదవీ విరమణ చేసిన జె.వి.ఎల్. ప్రసాద్, తుహీనా, క్రిస్టఫర్, శ్రీనివాసులు, పూర్ణచందర్‌రావులను మజ్దూర్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి చింతకుంట రామకృష్ణ పూలమాలలు వేసి శాలువతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ద.మ. రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కమార్ జైన్ కూడా సోమవారమే పదవీ విరమణ చేశారు.



రైల్వే ఇంజనీర్ బ్రహ్మానందయ్యకు సన్మానం చేసిన మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు

రైల్వే చీఫ్ ఇంజనీర్‌కు సన్మానం

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి) : దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ బ్రహ్మానందయ్య సోమవారం పదవీ విరమణ సందర్భంగా ద.మ.రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శంకర్‌రావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూ చీఫ్ ఇంజనీర్ బ్రహ్మానందయ్య కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ట్రాక్‌మెన్‌లకు టూల్ గదులు, పెట్రోలింగ్ హాట్స్, నాణ్యమైన సేఫ్టీ గేర్స్ అందేలా చొరవ చూపారన్నారు. సన్మాన కార్యక్రమంలో యూనియన్ జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు మురళీధర్, కోశాధికారి సరోజనిరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్, యుగేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, సంజీవయ్య, సమ్మయ్యలు పాల్గొన్నారు.

ఎస్సై వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ



అడ్డగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి) : తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. తుకారాంగేట్ స్టేషన్ పరిధిలో నేరాల అదుపునకు ఆయన కృషి ఎంతో ఉంది. 1984లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి బేగంపేట్, పుత్లిబౌలి, బేగంపేట్ పోలీస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, ఓయూ పోలీస్ స్టేషన్, స్పెషల్ బ్రాంచి మొదలైన వాటిల్లో విధులు నిర్వహించారు.

సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

అడ్డగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చైతన్యం తీసుకొస్తున్నామని మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్ సూచించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పౌర హక్కుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మారేడుపల్లి రెవెన్యూ నుంచి ప్రతినెల చివరిరోజు మండలంలోని మురికివాడలు, బస్తీల్లో సంక్షేమ పథకాలపై చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో స్థానిక సమస్యలు, విద్య వంటి వాటిపై విన్నవించుకోవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సర్వేష్, క్రితిక, సృజన, సమ్మయ్య, బీజేపీ సీనియర్ నాయకుడు హంసరాజు ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం



అనితా చౌదరి (ఫైల్)

బౌద్ధనగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): తండ్రి మంచి కాలేజీలో జాయిన్ చేయలేదని మనస్థాపానికి గురైన ఓ బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జ్ఞానేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన గోవర్ధన్ చౌదరి కుమార్తె అనితాచౌదరి(15) ఇటీవల పదో తరగతి పాసైంది. మంచి కాలేజీలో జాయిన్ చేయించాలని కుమార్తె తండ్రితో వాగ్వివాదానికి దిగింది. ఆర్థికంగా వెనుకబడిన తండ్రి త్వరలో మంచి కాలేజీలో జాయిన్ చేస్తానని కొన్నిరోజులు ఆగాలని కుమార్తెకు తెలిపాడు. దీంతో మనస్థాపానికి గురైన అనితా చౌదరి జూన్ 29న ఉదయం 5:30నిమిషాలకు ఇంటి నుంచి వెళ్లిపోయింది. తండ్రి కుమార్తెకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావటంతో పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. దీంతో తన కుమార్తె కనిపించటంలేదని తండ్రి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

రాంగోపాల్‌పేట్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా నాయి బ్రాహ్మణ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆనంద్ ఆదేశాల మేరకు సోమవారం నాయిబ్రాహ్మణ సెల్ కో-కన్వీనర్ నరసింహరావు, సతీష్‌లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో సెలూన్ల నిర్వహణ అన్యులకు ఇవ్వరాదని, 50సంవత్సరాలు నిండిన క్షవర కుల వృత్తిదారులకు సన్నాయి, డోలు, మంగళవాయిద్యాల కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, దేవాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకం చేపట్టాలని, పోలీస్ బెటాలియన్లలో క్షవర వృత్తిదారుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో నాయిబ్రాహ్మణులకు పదిశాతం టికెట్లు కేటాయించాలని, నాయిబ్రాహ్మణ భవనాన్ని నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బీజేపీ నూతన అధ్యక్షుడికి సత్కారం

బౌద్ధనగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, వెంకటేశ్‌గౌడ్, పోచయ్యయాదవ్, నేతి సత్యనారాయణ, ఉపేందర్, దత్తు, సీతాఫల్‌మండి డివిజన్ మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు తదితరులు రామచంద్రరావును కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఎడారి దేశంలో జనసేన వీరమహిళ ఆపన్నహస్తం

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్ యువతి
- మృత్యువు నుంచి బయటపడినా ఒంటరిగా మిగిలిన వైనం
- బాధితురాలికి అండగా విశాఖ మహిళ ఉష
- 2,200 కిలోమీటర్లు ప్రయాణించి ఇండియాకు పంపిన వైనం

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి): ఆమె ఓ తెలుగు నర్సు. సేవే పరమావధిగా గల్ఫ్‌లోని బిషా అనే ఎడారి ప్రాంతంలో వేలాది మంది రోగులకు సేవలందిస్తోంది. అలాంటి ఆమె కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం నుంచి మృత్యుంజయరాలిగా బయటపడినా.. పరాయిగడ్డపై ఆత్మీయులు కొరవడి ఏకాకిగా మిగిలింది. ఆ సమయంలో రియాద్‌లో ఉంటున్న జనసేన పార్టీ విశాఖపట్నానికి చెందిన ఓ వీర మహిళ తానున్నానంటూ బాధితురాలికి ఆపన్న హస్తం అందించింది. సౌదీలో 2,200కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి ఆమెను సోమవారం స్వదేశానికి పంపించింది. వివరాలివీ.. సౌదీ అరేబియాలోని బిషా అనే ఎడారి ప్రాంతంలో ఓ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 34 ఏళ్ల గిరిజన యువతి ఒకరు కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు నుంచి బయటపడినా మెదడు, వెన్నుపూస, కాళ్లు, చేతులకు అనేక శస్త్రచికిత్సలు జరిగాయి. మెరుగైన వైద్య సదుపాయం అందించినా.. ఆమె ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మానసికంగా కుంగిపోయి కన్నీరు మున్నీరవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె దయనీయ పరిస్థితి తెలుసుకుని రియాద్‌లో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన చెందిన జనసేన పార్టీ వీరమహిళ, సామాజిక కార్యకర్త దుగ్గారపు ఉష చలించిపోయారు. ఓవైపు తనకు ఆరోగ్యం బాగోలేకపోగా, మరోవైపు పిల్లలకు పరీక్షలు ఉన్నప్పటికీ.. వారిని ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టి బాధితురాలి కోసం ఆమె ఉన్న ఆస్పత్రికి అతికష్టమ్మీద వెళ్లారు. రియాద్ నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని బిషాకు లోకల్ ఫ్లైట్‌లో వెళ్లి, బాధితురాలిని మరో 700 కిలోమీటర్ల దూరంలోని జెద్దాకు ఫ్లైట్‌లో తరలించారు. అక్కడి నుంచి అంతర్జాతీయ విమానంలో ఇండియాకు బాధితురాలిని పంపించి, తిరిగి మరో 700కి.మీ. ప్రయాణించి రియాద్ చేరుకున్నారు. సమయానికి విమానాలు అందుబాటులో లేకపోగా, నాలుగైదు రోజులు శ్రమపడి మొత్తంగా రెండువేల కిలోమీటర్లకు పైగా ఏడారిలో ప్రయాణించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవలో తనకు అలసట కనిపించదని ఉష ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



బోనాల పాట సీడీని ఆవిష్కరిస్తున్న నల్లపోచమ్మ అసోసియేషన్ యూత్

బోనాల పాట సీడీ ఆవిష్కరణ

తిరుమలగిరి జూన్ 30(ఆంధ్రజ్యోతి): బోనాల జాతర ఉత్సవాల్లో మరో పాట కలువబోతుంది. తిరుమలగిరి విలేజ్ వీకర్ సెక్షన్‌కు చెందిన నల్లపోచమ్మ దేవాలయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 జాతరలో భాగంగా నల్ల పోచమ్మ తల్లి బోనాలు వాల్యూమ్-1లో పోతరాజు అమృత్ రచించిన పాటను మాయదారి మైసమ్మ ఫేమ్ సింగర్ పెద్దపులి ఈశ్వర్ పాడిన పాట సీడీని ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు వంశీ, వరున్, కార్తీక్, తుషార్, దినేష్, అభిరామ్, సుషీల్, నీరజ్, ప్రణయ్, సందీప్, ప్రిత్వీ శివాంష్, తనీష్, రోహన్‌లు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి దాతలు సహకరించాలి

బోయినపల్లి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులో గల హిందూ శ్మశాన వాటికలో శ్మశాన వాటిక సంఘం అభ్యర్ధన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో సుమారు ఒక లక్ష రూపాయల సొంత నిధులతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. సోమవారం శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన స్నానాల ఘట్టాలను, బాత్రూంలను ఆయన సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి చివరి మజిలి శ్మశానవాటిక అని వాటిని అభివృద్ధి చేసుకోవడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్మశానవాటిక అభివృద్ధికి సహాయంగా స్థానికులు వెనిగల రమేష్ రూ.20వేలు, శ్రీనివాస్ ముదిరాజ్ రూ.20వేలు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, రామారావు, కొండల్ రావు, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్

- ఇరవై నాలుగు గంటల్లో నిందితుల పట్టివేత
- నిందితుల్లో రౌడీషీటర్, మైనర్ బాలుడు



సెల్‌ఫోన్ దొంగలను అరెస్టు చేసి చూపుతున్న ఏసీపీ సుబ్బయ్య, సీఐ మధు కుమార్

అడ్డగుట్ట, జూన్ 30(ఆంధ్రజ్యోతి) : ఉబర్ టాక్సీ కోసం వేచి చూస్తున్న ఓ వ్యక్తి నుంచి మొబైల్‌ను అపహరించిన ఘటనలో ఇద్దరు నిందితులతో పాటు మైనర్ బాలుడిని గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, సీఐ మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్‌లో ఈ నెల 27న మధ్యరాత్రి సమయంలో సికింద్రాబాద్‌లో ఉబర్ టాక్సీ కోసం నిలబడి ఉన్న దుర్గారావు అనే వ్యక్తి నుంచి సెల్‌ఫోన్‌ను బైకుపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు అపహరించారు. బాధితుడు 28న ఉదయం గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసును చాలెంజ్‌గా తీసుకున్న క్రైమ్ ఎస్సై కౌశిక్‌తో పాటు క్రైమ్ కానిస్టేబుళ్లు అప్రమత్తమయ్యారు. ఎక్కడైతే నేరం జరిగిందో నేరస్థులు ఉపయోగించిన బైకు నెంబరు ఆధారంగా సీసీ పుటేజీలను పరిశీలించి కేవలం ఇరవై నాలుగు గంటల్లో నిందితులను పట్టుకున్నారు. చిలకలగూడకు చెందిన రవితేజ (21) చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్, గతంలో ఇదే పోలీస్ స్టేషన్‌లో రెండు కేసుల్లో, సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా నిందితుడే. సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన బల్ల నాగ చెన్నకేశవరావు(21) కూరగాయల వ్యాపారి. ఇతడిపై చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసుల్లో నిందితుడు. ఇద్దరితోపాటు 15 ఏళ్ల బాలుడు ఇదే మొదటిసారి మొబైల్ కేసులో నిందితుడు. ముగ్గురూ కలిసి చిలకలగూడ చౌరస్తాలో యాక్టివా బైక్‌పై సెల్‌ఫోన్ల దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఇరవై నాలుగు గంటల్లో కేసును ఛేదించిన క్రైమ్ కానిస్టేబుళ్ల ధన్‌రాజ్, మనిరాజ్, సందీప్, రవి, అశోక్‌లు ఏసీపీ చేతుల మీదుగా నగదు రివార్డును అందుకున్నారు. నిందితుల నుంచి బైక్, రెండు మొబైల్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తిరుమలగిరిలో..

మొబైల్ ఫోన్లను చోరీ చేస్తున్న గ్యాంగ్‌ను బొల్లారం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్లకు చెందిన డెరంగుల రవి(24) జల్సాలకు అలవాటు పడి పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఈ నెల 27న క్యాబ్ డ్రైవర్ వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కుని ఇద్దరు మైనర్ల తో కలిసి నంబర్ ప్లేట్ లేని స్కూటర్ మీద పారిపోయారు. డ్రైవర్ చిలుక సుజిత్ ఫిర్యాదు మేరకు గాలింపు చేపట్టారు. సుమారు 100సీసీ కెమెరాలను పరిశీలించి, విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు మైనర్లు, డెరంగుల రవి అలియాస్ గజను పట్టుకుని పోలీసులు తమదైన శైలిలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. వారి నుంచి స్కూటర్, ఒక రెడీమి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించి, డెరంగుల రవిని రిమాండ్ చేశామని పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బౌద్ధనగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రానున్న వర్షాకాలాన్ని పురస్కరించుకున ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సందర్భంగా వీఎస్టీ సబ్‌స్టేషన్ విద్యుత్ కార్యాలయం పరిధిలో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. బాలాజీనగర్ ఫీడర్ పరిధిలో బాలాజీనగర్, అంబర్‌నగర్, లలితనగర్, రాంనగర్‌గుండు ప్రాంతాల్లో ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అడిక్‌మెట్ ఫీడర్ పరిధిలో రాంనగర్‌గుండు, అడిక్‌మెట్, ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు, ఎల్.నారాయణనగర్ ఫీడర్ పరిధిలో ఎల్.నారాయణనగర్, వారాసిగూడ, అశోక్‌నగర్‌నాలా, అంబర్‌నగర్, పుల్లయ్యబావి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5వరకు సరఫరాను నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు.

'ఇండియన్ క్రిస్టియన్ డే'

రెజిమెంటల్‌బజార్,జూన్ 30(ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు సెయింట్ తోమా వర్ధంతి జూలై 3వ తేదీన 'ఇండియన్ క్రిస్టియన్ డే'గా జరుపుకోవాలని ఎస్‌పీజీ చర్చి మెంబర్, ఎన్‌జీఓ నెట్‌వర్క్ చైర్మన్ ఎడ్వర్డ్ సామ్యూల్ పిలుపు ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని క్రిస్టియన్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువుతో కలిసి జీవించి, సువార్త పరిచర్య చేసిన 12మంది శిష్యులలో ఒకరైన తోమా క్రీ.శ.52లో భారత్‌కు వచ్చారని తెలిపారు. ఇప్పటికే చర్చిల్లో ప్రకటన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాబర్ట్ సూర్యప్రకాశ్, భాస్కర్ ముల్కల, ఆనంద్, పద్మ శారమ్మ, జెరుషలేము మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.